## అర్హులందరికీ సాయం అందించాలి



ఎమ్మెనగర్ కాలనీలో సర్వేను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శ్రీకాంత్

మియాపూర్, డిసెంబర్ 19 : సొంత స్థలాలు కలిగి ఉన్న ప్రతి పేద వాడికీ ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం అందించాలని బల్దియా స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుడు, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ కోరారు. సర్వే బృందాలు సైతం అర్హులైన వారి వివరాలను పక్కాగా నమోదు చేయాలని సూచించారు. మియాపూర్ డివిజన్ ఎమ్మెనగర్ కాలనీలో జీహెచ్ఎంసీ సిబ్బంది చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల సర్వేను కార్పొరేటర్ గురువారం పరిశీలించారు. అర్హులైన వారికి ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం ఆర్థిక సాయాన్ని త్వరితగతిన అందజేయాలని కోరారు. కార్యక్రమంలో నోడల్ అధికారి దుర్గాప్రసాద్, కృష్ణ, రాజు, లక్ష్మి, స్థానిక నాయకులు ప్రతాప్‌రెడ్డి, చంద్రికప్రసాద్, రవి, శివ, నరేశ్‌నాయక్, పాండు, మనోజ్, చందు తదితరులు పాల్గొన్నారు.

## నేడు యునెస్కో జర్నలిస్టుల బృందం రాక

దుండిగల్, డిసెంబర్ 19 : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి ప్రగతినగర్ సమీపంలోని భారత జాతీయ మహాసముద్ర సమాచార సేవా కేంద్రం(ఇన్‌కాయిస్)ను శుక్రవారం యునెస్కో జర్నలిస్టుల బృందం సందర్శించనున్నట్లు ఇన్‌కాయిస్ ప్రతినిధులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సునామీ వచ్చి 20 ఏండ్లు అవుతున్నందున యునెస్కో జర్నలిస్టుల బృందం ఇన్‌కాయిస్‌ను సందర్శించడంతో పాటు సునామీ హెచ్చరికల కేంద్రం పనితీరును పరిశీలిస్తారని పేర్కొన్నారు. శనివారం ఒడిస్సాకు వెళ్లి అక్కడి తీరప్రాంతంలోని సుమారు 100 గ్రామాల ప్రజల స్థితిగతులు తెలుసుకోనున్నారు. సునామీ సంభవించే ముందు ప్రజలను ఇన్‌కాయిస్ ఏవిధంగా అప్రమత్తం చేసి వారి ప్రాణాలను కాపాడుతుందో తెలుసుకోనున్నట్లు వారు వివరించారు.

# లయన్స్ క్లబ్ సేవలు అద్భుతం

- రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ



లయన్స్‌క్లబ్ సభ్యులతో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

మాదాపూర్, డిసెంబర్ 19: లయన్స్ హాస్పిటల్స్‌తో లయన్స్ క్లబ్ అద్భుతమైన సేవలందిస్తున్నదని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. మాదాపూర్‌లోని హెచ్ఐసీసీలో గురువారం ఏర్పాటు చేసిన లయన్స్ 52వ ఐఎస్ఏఎంఈ ఫోరమ్-2024 కార్యక్రమాన్ని గవర్నర్ ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్ ముత్యాల నగరమని పిలువబడుతుందన్నారు. ఇది గొప్ప చారిత్రక, సాంస్కృతిక నగరం మాత్రమే కాకుండా ప్రగతి శీల అభివృద్ధి చేరికకు చిహ్నమన్నారు. ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 1.4 మిలియన్ల మంది సభ్యులతో 1917లో స్థాపించబడిన లయన్స్ క్లబ్ ప్రపంచ ఐక్యత, సామూహిక కార్యాచరణ స్ఫూర్తికి నిదర్శనంగా నిలుస్తుందన్నారు. ఐఎస్ఏఎంఈ ప్రాంతం దేశంలో దక్షిణీయ, మధ్య ప్రాచ్యాన్ని కలిగి ఉందన్నారు. 3.5 లక్షల మంది సభ్యులతో లయన్స్ క్లబ్ అతిపెద్ద రీజియన్ 2.70 లక్షల మంది పురుషులు, మహిళలు వివిధ కారణాలపై పోరాడుతూ అగ్రస్థానంలో ఉందన్నారు. సమాజంలో మహిళల పాత్రను బలోపేతం చేసేందుకు స్త్రీ శక్తి వంటి కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించడంపై వారిని అభినందించారు. కార్యక్రమంలో పలువురు లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## రైతు వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకోవాలి

శామీర్‌పేట, డిసెంబర్ 19: రైతు వ్యతిరేక చట్టాలను కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకునేంత వరకు రాష్ట్ర రైతు సంఘం పోరాటం ఆగదని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పస్య పద్మ అన్నారు. రాష్ట్ర రైతు సంఘం జిల్లా మూడో మహాసభలు శామీర్‌పేట మినీ స్టేడియంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల పాలిట శాపంగా మారాయన్నారు. రైతులు వ్యతిరేక చట్టాలను కేంద్రం వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. అదే విధంగా రుణమాఫీ పూర్తి కాని రైతులు అనేక మంది ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రైతుబంధు ఊసేలేదని ధ్వజమెత్తిన ఆమె కౌలు రైతులకు రైతుబంధు, రైతు బీమా ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీపీఐ నాయకులు సాయిలుగౌడ్, రాములుగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల సర్వే పరిశీలన



దూలపల్లిలో సర్వేను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ రాధికాగుప్తా, కమిషనర్ శ్రీహరి

కుత్బుల్లాపూర్, డిసెంబర్ 19 : కొంపల్లి మున్సిపాలిటీ పరిధి దూలపల్లిలో గురువారం ఇందిరమ్మ ఇండ్ల సర్వేను మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధికాగుప్తా పరిశీలించారు. సర్వేను పకడ్బందీగా చేపట్టాలని, అర్హులైన వారిని గుర్తించి సకాలంలో సర్వే పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.

కార్యక్రమంలో కొంపల్లి మున్సిపల్ కమిషనర్ కె.శ్రీహరి, మేనేజర్ వెంకటేశం, సీనియర్ అసిస్టెంట్ ఎస్.రాజు, వార్డు ఆఫీసర్ శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు



మియాపూర్, డిసెంబరు 19 : హైదర్‌నగర్ డివిజన్ భాగ్యనగర్ సెంట్రల్ చర్చిలో క్రిస్మస్ ముందస్తు వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. బీసీసీ మినిస్ట్రీస్ అధ్యక్షుడు డాక్టర్ విప్పర్తి అధ్యక్షతన ప్రారంభమైన ఈ వేడుకల్లో డేవిడ్ ప్రశాంత్ పాల్గొని సందేశం ఇచ్చారు. ఏసుప్రభు బోధించిన శాంతి సందేశాన్ని అందరూ ఆచరించాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో నిర్మలాసామ్‌బాబు, జాలీసామ్, జిన్నీసామ్, నందా, ఇజ్రాయేల్, జాకబ్‌రాజు, సాల్మన్ రాజు, శ్యామ్, రత్నమయ్య, సతీశ్, లక్ష్మీబెనర్జీ, వసుంధర, రత్నకుమారి, రోజారాణి, మంజుల, బిందు అమ్మాజమ్మ, విజయ, తబిత తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న రిలే నిరాహార దీక్ష

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 19: ఘట్‌కేసర్ పట్టణంలో ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని పట్టణ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష గురువారంతో 19వ రోజుకు చేరింది. దీక్షలో మాజీ వార్డు మెంబర్ సతీశ్, చిన్న యాదవ్, లక్ష్మయ్య, బాలకృష్ణ పాల్గొన్నారు. వారికి జేఏసీ కన్వీనర్ మారం లక్ష్మారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మాధవరెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్ సంఘీభావం తెలిపారు.

## జీవన నైపుణ్యాలపై అవగాహన

మేడ్చల్, డిసెంబరు 19: ప్రభుత్వ పాఠశాలల్లోని బాలికల్లో ఆత్మ విశ్వాసం పెంపొందించడమే లక్ష్యంగా వాయిస్ 4 గర్ల్స్ అనే ఎన్జీవో సంస్థ కృషి చేస్తున్నది. మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని కిష్టాపూర్‌లో ఉన్న సామాజిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థినులకు 10 రోజుల శిబిరాన్ని సంస్థ గురువారం ప్రారంభించింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ లలిత మాట్లాడుతూ యుక్త వయస్సులో ఉన్న బాలికల్లో వచ్చే శారీరక మార్పులు, రుతుక్రమ ఆరోగ్యం, సాధికారిత, జీవన నైపుణ్యాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ దుర్గా సత్యవతి, క్యాంప్ కోఆర్డినేటర్ హైమావతి పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత



స్వచ్ఛతపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న కార్పొరేటర్ సబీహాబేగం,ఏఎంహెచ్‌వో కార్తిక్

అల్లాపూర్, డిసెంబర్ 19 : ప్రతి ఒక్కరూ తమ ఇంటితోపాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని అల్లాపూర్ కార్పొరేటర్ సబీహాబేగం అన్నారు. గురువారం డివిజన్ పరిధిలోని గాయత్రినగర్‌లో జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో నిర్వహించిన పచ్చదనం-పరిశుభ్రత అవగాహన కార్యక్రమంలో కార్పొరేటర్ జీహెచ్ఎంసీ ఏఎంహెచ్‌వో కార్తిక్‌తో కలిసి పాల్గొన్నారు. ప్లకార్డులను ప్రదర్శిస్తూ వ్యాపార వాణిజ్య సముదాయాలకు వెళ్లి స్వచ్ఛతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వ్యర్థాలను ఇష్టానుసారంగా పారవేయకుండా స్వచ్ఛ ఆటోలకే అందించాలన్నారు. రోడ్లను పరిశుభ్రంగా ఉంచేందుకు కార్మికులు, సిబ్బంది నిరంతరం కృషి చేస్తున్నారని, ప్రజలు వారికి సహకరించాలని కోరారు. రోడ్లు, ఖాళీ స్థలాల్లో చెత్త వేసే వారికి జరిమానా విధించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో శానిటేషన్ విభాగం అధికారి ఎస్ఆర్‌పీ సురేశ్, ఎస్ఎఫ్ఏలు, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# నాలుగు అక్రమ నిర్మాణాలు సీజ్



వసంతనగర్‌లో అధికారులు సీజ్ చేసిన అక్రమ నిర్మాణాలు

కేపీహెచ్‌బీ కాలనీ, డిసెంబర్ 19 : కేపీహెచ్‌బీ కాలనీ వసంతనగర్‌లో అక్రమంగా నిర్మిస్తున్న నాలుగు భవనాలను సీజ్ చేసినట్లు టౌన్‌ప్లానింగ్ ఏసీపీ మెహ్రా తెలిపారు. మూసాపేట సర్కిల్ పరిధిలోని వసంతనగర్ కాలనీలో ప్లాట్ నెంబర్ 213, 263, 520,710లలో జీహెచ్ఎంసీ నిబంధనలు అతిక్రమిస్తూ కొందరు నిర్మాణాలు చేపట్టారని అన్నారు. జీహెచ్ఎంసీ యంత్రాంగం ఆయా అక్రమ నిర్మాణాలను కూల్చినప్పటికీ యజమానులు తిరిగి నిర్మాణ పనులు చేపట్టారని, నోటీసులు జారీ చేసినప్పటికీ పనులు కొనసాగించారని పేర్కొన్నారు. దాంతో గురువారం అక్రమ నిర్మాణాలను సీజ్ చేసినట్లు ఆయన వివరించారు. ఇప్పటికైనా ఇండ్ల యాజమానులు జీహెచ్ఎంసీ నిబంధనలు పాటిస్తూ నిర్మాణాలు చేపట్టాలని, అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని టౌన్‌ప్లానింగ్ ఏసీపీ హెచ్చరించారు.

# అమిత్‌షా వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలి



జగద్గిరిగుట్టలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న సీపీఐ, ప్రజాసంఘాల నాయకులు

జగద్గిరిగుట్ట, డిసెంబర్ 19 : పార్లమెంట్‌లో హోంమంత్రి అమిత్‌షా వ్యాఖ్యలు డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై ఆయనకు ఉన్న వ్యతిరేకతను తెలుపుతున్నాయని, ఆ వాఖ్యలను ఉపసంహరించుకోవాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమామహేశ్ అన్నారు. గురువారం సీపీఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట చివరి బస్టాప్ అంబేద్కర్ విగ్రహం వద్ద అమిత్‌షా చిత్రపటాలను తగులబెట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఉమామహేశ్ మాట్లాడుతూ అమిత్‌షా తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర నాయకులు ఏసురత్నం, దళిత హక్కుల రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాములు, మాదిగ జర్నలిస్ట్ ఫోరం జాతీయ నాయకుడు డప్పు రామస్వామి, రాష్ట్ర నాయకుడు ఎర్ర యాకన్న, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉపాధ్యాయులకు గుర్తింపు కార్డులు పంపిణీ



ఉపాధ్యాయులకు గుర్తింపు కార్డులను అందజేస్తున్న శ్రీపాల్‌రెడ్డి

దుండిగల్,డిసెంబర్ 19 : పీఆర్‌టీయూటీఎస్ బాచుపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు నిజాంపేట్‌లోని జెడ్‌పీహెచ్‌ఎస్ పాఠశాల ప్రాంగణంలో గుర్తింపు కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా పీఆర్‌టీయూటీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల హక్కుల సాధన కోసం తాము అనేక పోరాటాలు చేశామన్నారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూటీఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు వై.రామేశ్వర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి ఆనంద్‌రెడ్డి, బాచుపల్లి మండల అధ్యక్షుడు పీ. నరసింహులు, ప్రమోద్‌కుమార్ రెడ్డి, పీ.శేఖర్, చెన్నయ్య, ప్రదీప్‌సింగ్, సుమతి, సుమతి, వెంకటేశ్వర్ రావు, శివప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రఘునాథ్, మండలంలోని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# దండమూడి శోభనాద్రికి నివాళి



శోభనాద్రికి నివాళులర్పిస్తున్న కాలనీవాసులు, అభిమానులు

కేపీహెచ్‌బీ కాలనీ, డిసెంబర్ 19 : కేపీహెచ్‌బీ కాలనీ కార్పొరేటర్, దివంగత దండమూడి శోభనాద్రికి జయంతిని గురువారం స్థానిక జేఎన్‌టీయూహెచ్ ఎన్టీఆర్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. శోభనాద్రి చిత్ర పటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పేదలకు పండ్లు పంపిణీ చేశారు. కేపీహెచ్‌బీ కాలనీ కార్పొరేటర్‌గా శోభనాద్రి అందించిన సేవలు మరువలేనివని కొనియాడారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు ఎం. సాయిబాబాచౌదరి, దీపక్, చందర్‌రావు, రాజా, ఆర్‌కే చౌదరి, గోపికృష్ణ, శ్రీను, పవన్, మదన్‌మోహన్, గౌతమ్‌రెడ్డి, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మేడ్చల్ కలెక్టరేట్, డిసెంబర్ 19: గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని లేని పక్షంలో పోరాటాలు ఉధృతం చేస్తామని సీఐటీయూ జిల్లా కోశాధికారి ఉన్ని కిషన్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా పంచాయతీ అధికారి ఛాంబర్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా పంచాయతీ అధికారికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ గ్రామ పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, వేతనాలు పెంచి, జీఓ నంబర్ 51ని సవరించాలని, మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేసి, కేటగిరీల వారీగా వేతనాలు అందించాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ నేతలు శ్రీనివాస్, పోచయ్య, కృష్ణ, రమేశ్ పాల్గొన్నారు.

# క్రీడలతో శారీరక, మానసిక దృఢత్వం



పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న కొండా విజయ్‌కుమార్


కొండాపూర్, డిసెంబర్ 19 : క్రీడలతో విద్యార్థుల్లో మానసిక, శారీరక దృఢత్వం పెంపొందుతుందని హోప్ ఫౌండేషన్ చైర్మెన్ కొండా విజయ్‌కుమార్ అన్నారు. ఆక్స్‌ఫర్డ్ స్కూల్ 26వ క్రీడా దినోత్సవాన్ని బుధవారం చందానగర్‌లోని పీజేఆర్ స్టేడియంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ క్రీడా పోటీల విజేతలకు బహుమతులను అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాల రీజినల్ ఇన్‌చార్జి ఆరోగ్యరెడ్డి, ప్రిన్సిపాల్ మాలిన్ బీ, ప్రశాంతి, నస్రీన్, స్వాతి, మేరి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వర్క్‌షాప్‌లతో విద్యార్థులకు ఎంతో ఉపయోగం



శామీర్‌పేట, డిసెంబర్ 19: వర్క్‌షాప్‌లు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతాయని అధ్యాపకులు అన్నారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల జగద్గిరిగుట్ట(శామీర్‌పేట)లో గురువారం కామర్స్ డిపార్ట్‌మెంట్ మనీ్ట్రయల్-ప్రభుత్వ ఆదాయంపై వివరణ అనే అంశంపై వన్ డే వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కామర్స్ డిపార్ట్‌మెంట్ హెడ్ వైడీ.రాజ్యలక్ష్మీ, కామర్స్ లెక్చరర్ పి.అనుపమ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ గవర్నమెంట్ బడ్జెట్‌ను వివరించడంతో పాటు డైరెక్ట్ అండ్ ఇన్‌డైరెక్ట్ టాక్స్‌లను వివరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ చేత, అకాడమిక్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి.స్రవంతి, అధ్యాపకులు ఇందిరాప్రసాద్, ధరవేణి, రాధిక, సంధ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## మాలమహానాడు నేతల ముందస్తు అరెస్ట్



శామీర్‌పేట, డిసెంబర్ 19: మాల మహానాడు రాష్ట్ర అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంతో పోలీసులు గురువారం తెల్లవారు జామున మాల మహానాడు నేతలను ముందస్తు అరెస్ట్ చేశారు. ఉమ్మడి శామీర్‌పేట మండలంలోని మాల మహానాడు శామీర్‌పేట మండల అధ్యక్షుడు బోమ్మెర్ల నాగరాజు, దళితసేనా మండల ప్రధాన కార్యదర్శి బాలేశ్, జిల్లా అధ్యక్షుడు కందుల శ్రీనివాస్‌ను శామీర్‌పేట పోలీసులు, మూడుచింతలపల్లి మండలం అధ్యక్షుడు బాబు, లాల్‌గడి మలక్‌పేట గ్రామ అధ్యక్షుడు కైర బాబులను జీనోమ్‌వ్యాలీ పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. విషయం తెలుసుకున్న మాలమహానాడు నేతలు పోలీస్‌స్టేషన్‌లో సాంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో మాల మహానాడు కనకల సుధాకర్, కాళిదాస్, భారత్, ప్రకాశ్, వెంకటేశ్, రాజశేఖర్, కూర నరేశ్, నరేశ్ పాల్గొన్నారు.


# కొర్వి కృష్ణస్వామి ముదిరాజ్‌కు ఘన నివాళి



కొర్వి కృష్ణస్వామి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ముదిరాజ్ సంఘం సభ్యులు

బాలానగర్, డిసెంబర్ 19 : ప్రముఖ స్వాతంత్య్ర సమరయోధుడు, హైదరాబాద్ మాజీ మేయర్, విద్యావేత్త, పాత్రికేయుడు కొర్వి కృష్ణస్వామి ముదిరాజ్ వర్ధంతిని గురువారం బాలానగర్‌లో ఘనంగా నిర్వహించారు. ఫతేనగర్ డివిజన్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు కె. రాజు పటేల్, కూకట్‌పల్లి నియోజకవర్గ అధ్యక్షుడు పిట్ల రాజు ముదిరాజ్, జనరల్ సెక్రటరీ పుప్పాల తిరుపతయ్య ముదిరాజ్ పాల్గొని కృష్ణస్వామి ముదిరాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కృష్ణస్వామి ముదిరాజ్ ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో ముదిరాజ్‌లు రవి, రాంచందర్, అశోక్, బానేశ్, నరేందర్, నర్సింగ్‌తోపాటు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## యువకుడికి ఎమ్మెల్యే సన్మానం



రామంతాపూర్,డిసెంబర్ 19: తన సొంత డబ్బులు రూ.2 లక్షలు ఖర్చు పెట్టి రామంతాపూర్ బృందావన్ పార్కును అభివృద్ధి చేసిన గౌతం అనే యువకున్ని గురువారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గంధం నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి



ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న చింతల నాగరాజు, కార్మికులు

జీడిమెట్ల, డిసెంబర్ 19 : కార్మికులు నిత్యం వ్యాయామం చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కార్మిక యూనియన్ అధ్యక్షుడు చింతల నాగరాజు అన్నారు. గురువారం జీడిమెట్ల పారిశ్రామిక వాడలో రాజ్ క్లాసిక్ ఫ్రూట్స్ కంపెనీలో లైఫ్ టైమ్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. తక్కువ జీతాలతో ఇబ్బంది పడుతున్నందున కార్మికులకు లైఫ్ టైమ్ ఆసుపత్రి యాజమాన్యం స్పెషల్ డిస్కౌంట్ ఇచ్చి చికిత్స అందించాలన్నారు.

కార్యక్రమంలో రాజ్ క్లాసిక్ కంపెనీ ఎండీ రాజు, లైఫ్ స్పాన్ ఆసుపత్రి సీఈఓ సురేశ్ రాజు, మార్కెటింగ్ ఆఫీసర్ రమేశ్‌రెడ్డి, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# దారి దోపిడీకి పాల్పడుతున్న ఇద్దరు అరెస్ట్

- 2 సెల్‌ఫోన్లు, బంగారు గొలుసు స్వాధీనం





నిందితుల వివరాలు వెల్లడిస్తున్న బాలానగర్ ఏసీపీ హనుమంతరావు

బాలానగర్, డిసెంబర్ 19 : దురలవాట్లకు అలవాటుపడి దారి దోపిడీకి పాల్పడుతున్న ఇద్దరిని బాలానగర్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసుకు సంబంధించి బాలానగర్ ఏసీపీ హనుమంతరావు గురువారం విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. కర్ణాటక రాష్ట్రానికి చెందిన షేక్ సమీర్ (22) ప్లంబర్‌గా పని చేస్తూ షాపూర్‌నగర్‌లో నివాసముంటున్నాడు. అతడికి నగరంలోని గోల్కొండ ప్రాంతానికి చెందిన మహ్మద్ హుస్సేన్(19)తో స్నేహం ఏర్పడింది. ఇద్దరూ కలిసి సులభంగా డబ్బు సంపాదించి జల్సాలు చేయాలని ఆలోచనతో దారి దోపిడీకి పాల్పడుతున్నారు. ఈనెల 5న చింతల్ పద్మానగర్ ఫేజ్-2కు చెందిన సతీశ్ పంజాగుట్ట ఎల్ఐసీ కార్యాలయంలో తన విధులు ముగించుకొని బైక్‌పై తిరిగి ఇంటికి బయల్దేరాడు. ఉషా కంపెనీ సమీపంలోకి రాగానే సమీర్, హుస్సేన్‌లు తన ద్విచక్రవాహనంతో అతడికి డ్యాష్ ఇచ్చారు. ఈ ఘటనలో సతీశ్ కిందపడిపోవడంతో అతడి వద్ద ఉన్న 2 సెల్‌ఫోన్లు, 2.63 గ్రాములు బంగారు గొలుసును తస్కరించి అక్కడి నుంచి పారిపోయారు. మరుసటి రోజు సతీశ్ బాలానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు సీసీ ఫుటేజీలను పరిశీలించి నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు తమదైన శైలిలో విచారించగా నిందితులు నేరాన్ని అంగీకరించారు. వారి వద్ద 2 సెల్‌ఫోన్లు బంగారు గొలుసును స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించినట్లు ఏసీపీ పేర్కొన్నారు.

## సాయి నాగేంద్రాలయంలో ప్రత్యేక పూజలు



బాలానగర్, డిసెంబర్ 19 : సాయినగర్‌లోని సాయి నాగేంద్రాలయంలో గురువారం సాయినాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ అంబటి సునిల్‌కుమార్ గుప్తా ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద, అన్న ప్రసాద వితరణ గావించారు.

## బొడ్రాయికి పూజలు

శామీర్‌పేట, డిసెంబర్ 19: శామీర్‌పేట గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ఠించి రెండు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా గురువారం బొడ్రాయికి గ్రామస్తులు పూజలు నిర్వహించారు. కట్టమైసమ్మ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అర్చకులు మురళీధర్‌శర్మ, వేద పండితులు మంత్రోచ్ఛరణల మధ్య గణపతిహోమం, బొడ్రాయి అభిషేకాలు నిర్వహించారు.

## కూకట్‌పల్లి రైతుబజార్‌లో కూరగాయల ధరలు

కేపీహెచ్‌బీ కాలనీ, డిసెంబర్ 19: కూకట్‌పల్లి (కేపీహెచ్‌బీ కాలనీ) రైతుబజార్‌లో గురువారం కూరగాయల ధరలు కింది విధంగా ఉన్నాయి. (కేజీ-రూపాయల్లో..) టమాట 15, వంకాయ 28, బెండకాయ 50, పచ్చిమిర్చి 28, బజ్జిమిర్చి 21, కాకరకాయ 38, బీరకాయ 55, క్యాబేజి 18, ఫ్రెంచ్ బీన్స్ 45, క్యారెట్ 25, కాలీఫ్లవర్ 30, దొండకాయ 50, చిక్కుడు 50, గోరు చిక్కుడు 35, బీట్‌రూట్ 45, క్యాప్సికం 50, ఆలుగడ్డ 27, కీరదోస 28, దోసకాయ 23, సొరకాయ 20, పొట్లకాయ (1) 22, కందగడ్డ 55, ఉల్లిపొరక 35, ఉల్లిగడ్డ 49, చింతకాయ-, మామిడికాయ(1)15 నుంచి 20, అరటికాయ(1) 8 నుంచి 9, చామగడ్డ 35, ముల్లంగి (1) 4 నుంచి 5, మొరంగడ్డ 35, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు(12) 30 నుంచి 40, మునగకాయ(1) 18 నుంచి 20, పచ్చి బఠాని 75, పొపడికాయ 40, పుట్టగొడుగులు (200గ్రా.) 40, ఎండుమిర్చి 200, అల్లం 100, వెల్లుల్లి 380, చింతపండు 140, కరివేపాకు 80 రూపాయలుగా ఉన్నాయి. ఈ ధరలు నేటి ఉదయం 9.30 గంటల వరకు రైతుబజార్‌లో అమలులో ఉంటాయని ఎస్టేట్ ఆఫీసర్ సుధాకర్ తెలిపారు.